## యోగాతో మంచి శారీరక యోగాలు అలవడతాయి.. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..

పెన్ పవర్, గుంటూరు, జూన్. 21.

11వఅంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర – 2025 లో బాగంగా గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా అభ్యాసంలో పాల్గొన్న గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్. యోగ ప్రతిజ్ఞతో యోగ సాధన ముగించుకుని గుంటూరు మున్సిపల్ శాఖ వారి సహకారంతో గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ చిహ్నం, గుర్తును మరియు యోగాసనాల ప్రతిమలను, ఎమ్మెల్యే నసీర్, ఎమ్మెల్యే గల్లా మాధవి, జిల్లా కలెక్టర్ , గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, జాయింట్ కలెక్టర్ భార్గవతేజ, మున్సిపల్ జాయింట్ కమిషనర్ ఓబులేసు , ఇతర ప్రభుత్వ మరియు ప్రజా




ప్రతినిధుల సమక్షంలో ఎస్పీ ప్రారంభించడం జరిగింది.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు


# నేటి యోగాంధ్ర...రేపటి ఆరోగ్య..
# అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది

మంత్రుల సమిష్టి పనితీరు... అధికారుల చక్కని సమన్వయంతో యోగాంధ్ర ఊహించినదానికంటే మిన్నగా విజయవంతమైంది :ప్రత్తిపాటి.

ప్రజల సొమ్మును రంగులు..రాళ్లు..కోర్టువాయిదాలకు వెచ్చించినవారు యోగాంధ్ర నిర్వహణపై మాట్లాడితే ఎలా? : ప్రత్తిపాటి.







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21:**

చేపట్టిన ప్రతి పనిని... రాష్ట్రప్రజలు సహా ప్రపంచమే మెచ్చేలా చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పానికి మంత్రులు సమిష్టి కృషి, అధికారుల సమన్వయం కలగలిసి యోగాంధ్ర కార్యక్రమం ఊహించినదానికంటే అద్భుతంగా విజయవంతమైంది. నేటి యోగాంధ్ర ..రేపటి ఆరోగ్య, అభివృద్ధి ఆంధ్రాకు బాటలు వేయనుంది. 3లక్షల మందికి పైగా యోగాంధ్రలో ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు, 22,122 మంది గిరిజన విద్యార్థుల యోగాసనాలు గిన్నిస్ రికార్డులో చోటు సంపాదించడం రాష్ట్రానికే గర్వకారణం. సూరత్ లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని తలదన్ని... విశాఖ యోగాంధ్ర వేడుకలు పలు రికార్డులు సాధించాయి. ఇది నిజంగా ప్రతి తెలుగువాడు గర్వించాల్సిన విషయం. యోగాంధ్ర నిర్వహణలో భాగంగా కీలక బాధ్యతలు అప్పగించి, ప్రపంచం గర్వించే విజయంలో భాగస్వామిని అయినందుకు ఎంతో సంతోషంగా ఉంది. చంద్రబాబు పిలుపునకు స్పందించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చి యోగాంధ్రలో పాల్గొన్నవారికి.. యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎక్కడికక్కడ యోగాసనాలు వేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రజలు.. ప్రభుత్వ యంత్రాంగం ప్రణాళిక ప్రకారం పనిచేస్తే ఫలితం ఎంత గొప్పగా ఉంటుందో యోగాంధ్ర ద్వారా నిరూపితమైంది. ఈ యోగా ఒరవడి ఇలానే కొనసాగి.. రాష్ట్ర ప్రజల జీవితాల్లో యోగాభ్యాసం దినచర్య కావాలి. అప్పుడే చంద్రబాబు సంకల్పించినట్టుగా రాష్ట్రం స్వల్పకాలంలోనే ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా మారుతుంది.

**చంద్రబాబు యోగాంధ్ర ప్రపంచఖ్యాతి తెస్తే.. జగన్ పాలన ప్రపంచానికి దూరంచేసింది**

ప్రపంచమంతా యోగాంధ్రను కొనియాడుతుంటే, దుష్ప్రచారమే ఊపిరిగా బతికే కొందరు ప్రజల సొమ్ము వృథా చేశారంటూ పెడార్థాలు తీస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠ, ముఖ్యమంత్రి పరపతి పెరగడాన్ని జీర్ణించుకోలేకనే వారు తమ అసూయ వెళ్లగక్కుతున్నారు. యోగాంధ్ర నిర్వహణకు కేంద్రం రూ.75కోట్లు కేటాయించిందనే విషయం తెలియని మందబుద్ధులకు ఏం చెప్పినా ఉపయోగం లేదు. గిన్నిస్ వారు గుర్తించిన విజయాన్నిగుర్తించలేని స్థితిలో ఉన్నందుకు వారు తమపై తామే సిగ్గుపడాలి. ప్రజలిచ్చిన అధికారాన్ని దుర్వినియోగంచేసి, వారి సొమ్మును రంగులు.. రాళ్లు.. ఆఖరికి కోర్టు వాయిదాలకు వెచ్చించినవారు అలా మాట్లాడటం సిగ్గుచేటు. చంద్రబాబు తలపెట్టిన యోగాంధ్ర రాష్ట్రానికి ప్రపంచఖ్యాతి తీసుకొస్తే.. జగన్ విధ్వంసక..వినాశకర పాలన ఏపీని ప్రపంచపటంలోనే లేకుండా చేసింది. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

## డ్రైన్లలో పూడిక తీత పనులకు శ్రీకారం వర్షాకాల నివారణకు ముందస్తు చర్యలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21:**

చిలకలూరిపేట: పట్టణంలో రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, రోడ్లపై వర్షపు నీరు నిలబడకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు భారీ డ్రైన్లలో పూడిక తీత పనులను ప్రారంభించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలుస్తోంది.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని చార్లెస్ కాన్వెంట్ మెయిన్ డ్రైన్‌తో పాటు పట్టణంలోని అనేక వార్డుల్లోని ప్రధాన డ్రైన్లలో జరుగుతున్న పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్లపై వర్షపు నీరు నిలువ ఉండకుండా, తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీపతి హరిబాబు, మున్సిపల్ డిఈ రహీం, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి పుట్టినరోజు సందర్భంగా చిన్నారి యశ్విత శ్రీరత్నను ఆశీర్వదించిన యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు...



**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 21**

కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం నాగాయలంక మండలం 21-06-2025 ఈరోజు నాగాయలంక మండలం పెదపాలెం గ్రామానికి చెందిన మద్ద రత్నరాజు-శ్రీమతి రత్నజ గార్ల కుమార్తె యశ్విత శ్రీరత్న మొదటి పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి తనయుడు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలోని ప్రజా ప్రతినిధులు మరియు వివిధ హోదాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో యోగా కార్యక్రమాలు






**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్ 21:**

మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మరియు మన దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ల పిలుపుమేరకు యోగా దినోత్సవ వేడుకలు మండల పరిధిలో శనివారం జరిగాయి. అందులో భాగంగా స్థానిక టీ ఎం రావు హై స్కూల్ భట్టిప్రోలు లో యోగా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భట్టిప్రోలు మండల ఎం ఈ వో యన్ దేవరాజ్ , ముఖ్యఅతిథిగా టి ఎం రావు హై స్కూల్ కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు విచ్చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు సారథ్యంలో పాఠశాల విద్యార్థి లెనిన్ యోగా గురువుగా అనేక యోగాసనాలను విద్యార్థిని,విద్యార్థులచే సాధన చేయించడం జరిగింది.తదనంతరం పాఠశాల నుండి ర్యాలీ గా,ప్లే కార్డ్ ల తో యోగా ప్రాముఖ్యతను,స్వచ్ఛ ఆంధ్ర ఉపయోగాన్ని తెలుపుతూ భట్టిప్రోలు పురవీధులలో ప్రదర్శన చేయడం జరిగింది. భట్టిప్రోలు బస్టాండ్ లో మానవహారంగా ఏర్పడి యోగ ఇండియా– ఆరోగ్య ఆంధ్ర,స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నా వెంకట ఉమామహేశ్వర రావు యోగాసనాలు, ఉపయోగాలు చేయవలసిన పద్ధతి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, మురళీధరరావు, సుబ్బారావు శ్రీనివాసరావు,యన్ సీసీ లక్ష్మీపార్వతి,సత్య రత్న, స్కూల్ కమిటీ చైర్మన్ సుగుణ కుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యోగాసన కార్యక్రమాలు మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల తో పాటు స్థానిక మాతా కాన్వెంట్, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో విద్యార్థులతో నిర్వహించారు.

## వై.సి.పి.దుర్మార్గులు అర్ధరాత్రి దొంగల్లాగా వచ్చి వీడియోలు తీసిన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలి -రాచకొండ లక్ష్మయ్య..

పెన్ పవర్, గుంటూరు, జూన్. 21

గుంటూరు శ్రీనగర్ లో 146 సచివాలయం లో యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి ఆధ్వర్యంలో యోగ ఆసనాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ అర్ధరాత్రి దాటాక వీడియోలు తీసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి,మన కుటుం బంలో ఒక చిన్న కార్యక్రమం జరిగితేనే వచ్చిన అతిథులకు వసతి, ఇతర ఏర్పాట్లలో ఏవైనా అసౌకర్యాలు ఉన్నా ఒకరికొకరు సర్దుబాటు చేసుకుంటారు. అలానే అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఉత్సవం మన రాష్ట్రంలో జరిగితే దానికి ప్రభుత్వం 20 వేల మంది విద్యార్థులకు ఇండోర్ లో వసతి ఏర్పాట్లు చేస్తే పిల్లలు వ్యాయామ ప్రయాణ అలసటలతో అర్ధరాత్రి నిద్రపోతున్న టైంలో వీడియోలు తీసి వసతులు కల్పించలేదు అని ప్రచారం చేస్తున్నారు అంటే వైకాపా సైకో దుర్మార్గులు ఎంత దుర్మార్గులో ప్రజలందరికీ అర్థమవుతుంది. రెండు రోజుల క్రితం రెంటపాళ్ల పర్యటనలో ప్రజలను రోడ్లపై భయకంపితులను చేస్తూ చేసిన హడావుడి ప్రజలందరూ చూశారు మళ్ళీ జగన్మోహన్ రెడ్డి వస్తే ఎలా ఉంటుందో ప్రజలకు అర్థమైంది. కేవలం ఏ పార్టీకైనా 40 శాతం ఓటు బ్యాంకు ఉన్నంత మాత్రాన వాళ్లు అధికారంలోకి వస్తాము అని ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోతే మిగిలిన 20 శాతం మంది ప్రజలు ఎటు మొగ్గితే వారిదే గెలుపు అవుతుంది అటువంటి 20 శాతం మంది ప్రజలను, వారితోపాటు కూటమి 40 శాతం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ సైకో జగన్మోహన్ రెడ్డి అనుచరులు ఈరాష్ట్ర



వినాశకులు చేసే విష ప్రచారాలు మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి ప్రజలు చేసే సామాన్యులు ఎవరైనా ఉంటే మేల్కొండి ఎందుకంటే ముందుగా బలయ్యేది మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డిని నమ్ముకున్న అట్టడుగు స్థాయి వర్గాల వారే వాళ్ళని పావులుగా వాడుకొని రాజకీయాలను అడ్డం పెట్టుకొని 15 సంవత్సరాలుగా వ్యవస్థలకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతు న్నాడు. వాళ్లను గుప్పెట్లో పెట్టుకోవడానికి జగన్మోహన్ రెడ్డి ఆడే మోసపు నాటకాలు ఎల్లప్పుడూ సాగవు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు. యోగ కార్యక్రమంలో పాల్గొన్న 51 వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి 146వ సచివాలయం ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్లు మధులత భిక్షాలు పార్టీ తరపున 39 యూనిట్ ఇన్చార్జి నాయుడు మధు 51 డివిజన్ కార్యదర్శి మాధవరావు 51 డివిజన్ అధ్యక్షులు గాజుల రమేష్ సచివాలయం సిబ్బంది శానిటరీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ చెట్లు నాటలి వాటిని కన్న బిడ్డల్లా పెంచాలి..

### జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..

పెన్ పవర్, గుంటూరు, జూన్. 21.

భూమిపై నివసించే జీవజాతుల ఆరోగ్యానికి పెనుప్రమాదంగా మారిన ప్లాస్టిక్ భూతంపై అత్యవసర యుద్ధాన్ని ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైందని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడో శనివారం చేపట్టిన స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీనివాసరావుతోటలో సచివాలయం సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. తొలుత ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా రాఘవయ్య పార్కులో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వాటర్ ట్యాంక్ , వెంకటేశ్వరస్వామి దేవస్థానం పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ప్రజలు విచ్చలవిడిగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ఉపయోగించటం వల్ల గాలి , నీరు , నేల సైతం విషతుల్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ విసిరేసిన ప్లాస్టిక్ కవర్లను తిని మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయని



ఆవేదన చెందారు. రోజు రోజుకి పెరుగుతున్న క్యాన్సర్ మహమ్మారికి ప్లాస్టిక్ వ్యర్ధాలు ప్రధాన కారణమన్నారు. ఇప్పటికే ఒక తరం ఆరోగ్యాన్ని కబలిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించకపోతే భావితరాల ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేదన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటంతో పాటుగా ప్రతీ ఒక్కరూ చెట్లు నాటి వాటిని కన్నబిడ్డల్లా పెంచినప్పుడే ఈ మహమ్మారి నుంచి భావితరాలను కాపాడగలమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గేదెల నాగ రంగమణి , నోడల్ ఆఫీసర్ సతీష్ , 70 , 71 సచివాలయం సిబ్బంది వరలక్ష్మి, లింగయ్య , జాన్ వెస్లీ , మౌనిక, ప్రభు , బ్రాహ్మణి , సుజాత , దివ్య , లక్ష్మి , శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేసులో మున్సిపల్ అధికారులకు క్రిమినల్ కేసులు తప్పవా?...

### ఒక కేసు నుంచి తప్పించుకున్నా ...
### వెంటాడు తున్న మరో కేసు
### అప్పట్లో పనిచేసిన మేనేజర్ ,కమిషనర్‌పై చర్యలు




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21**

పేట మున్సిపాలిటీలో సంచనలం రేకిత్తించిన కుంబకోణంలో 10 ఉద్యోగులు సస్పెండ్ కు గురికావడం, పలువురు ఉన్నతాధికారులు శాఖ పరమైన విచారణకు ఆదేశించటం తెలిసిందే. ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని చేసిన తప్పుకు ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకున్నారు. అయితే ఈ వ్యవహారంలో దుర్వినియోగం అయిన నగదును తిరిగి మున్సిపాలిటీకి చెల్లించినట్లు తెలిసింది. దీంతో ఉద్యోగులు, అధికారులు ఈ వ్యవహారం నుంచి బయట పడే అవకాశం ఉంది. అయితే మరో కుంబకోణంలో అప్పట్లో విధులు నిర్వహించిన షరాఫ్, మున్సిపల్ మేనేజర్, కమిషనర్ పై క్రిమినల్ చర్యలు తప్పేలా లేవు. ఈ అంశంపై ప్రస్తుతం చిలకలూరిపేట మున్సిపాలిటీలో చర్చ కొనసాగుతుంది.

**ఈ అవినీతిపై అధికారులపై క్రిమినల్ చర్యలు తప్పవా...?**

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఐ. గంగాభవాని రూ.34,34,397లను నకిలీ రశీదుల ద్వారా దుర్వినియోగం చేసినట్లు గుర్తించబడింది. ఈ మొత్తం నుండి రూ.12,94,024/-ను తిరిగి చెల్లించినప్పటికీ మిగిలిన రూ.21,40,373లు ఇంకా వసూలు కావాల్సి ఉంది. జమచేసినట్లు తెలిసింది. ఈ అవినీతి ఇలా ఉంటే జూనియర్ అసిస్టెంట్ షరాఫ్‌గా పనిచేసిన ఉద్యోగం రూ.13,67,185లను బ్యాంకులో జమచేయకుండా దుర్వినియోగం చేసినట్లు నిర్ధారించారు. రూ. 6లక్షల వరకు మున్సిపాలిటీ చెల్లించినట్లు తెలిసింది. అయితే అప్పట్లో విధులు నిర్వహించిన మేనేజర్, కమిషనర్‌పై కూడా చర్యలు తప్పేలా లేవు. ఈ వ్యవహారంలో దుర్వినియోగం అయిన నగదును చెల్లించకపోతే అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకొనే అవకాశం ఉంది. ఒక కేసు నుంచి బయట పడినా వీరిని మరో కేసు వెంటాడటం విశేషం.

# టిడిపిలో చేరిన సీనియర్ నేత







**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 22**

వేటపాలెంమండల పరిధిలోని పందిళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పోలకం చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య ఆధ్వర్యంలో ఆయన అనుచరులతో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సుమారు 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ పందిళ్ళపల్లి గ్రామంలో ను , నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో ను సామాజిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతూ ఈరోజు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం ఆ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని పలువురు నాయకులు కార్యకర్తలు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మాట్లాడుతూ చంద్రశేఖర్ ఒక మంచి సమాజం పట్ల అవగాహన ఉన్న నాయకుడు అని పార్టీలోకి రావడం శుభ పరిణామం అని తన సొంత గ్రామం తోపాటు నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలపడుతుందని అనడంలో సందేహం లేదు అని



చంద్రశేఖర్ ను సాదరంగా ఆహ్వానిస్తూ తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలకం చంద్రశేఖర్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ఎంతో మంది నాయకులతో పని చేసినప్పటికీ కొండయ్య లాంటి మంచి మనస్తత్వం మృదు స్వభావం కలిగిన నాయకుడని,అభివృద్ధి ని కాంక్షించే వ్యక్తితో రాజకీయాల్లో కొనసాగడం అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయనకు మంచి పేరు తెచ్చే విధంగా ఆయన నాయకత్వంలో కొనసాగుతామని పార్టీ కార్యక్రమాలకు ప్రతిక్షణం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ తో పాటు ఆయన స్నేహితులు సుమారు 50 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, అమర్నాథ్, సీనియర్ తెలుగుదేశం నాయకులు ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్ రావు సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య మండల పార్టీ కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు, పొగడదండ రవికుమార్ ఏరాసు బసవేశ్వర రావు ,పర్వత రెడ్డి నాగు, మామిడాల రాములు, పేరిసెట్ల బాలచంద్ర ,మాచర్ల శివయ్య ,నాసిక మల్లేశ్వరరావు ,జనసేన నాయకురాలు కారంపూడి పద్మ ని, కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు చంద్రశేఖర్ మిత్రులు పాల్గొని తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 21:**

యోగ డే సందర్భంగా బాపట్ల జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ కన్వీనర్ కోడూరు వెంకటేశ్వర రావు కు ప్రభుత్వం విడుదల చేసిన యోగా దినోత్సవ ప్రశంసా పత్రాన్ని శనివారం అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలన్నదే యోగా ముఖ్యఉద్దేశ్యమ న్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి లలిత కుమారి, ఎంపీడీఓ యస్.వెంకట రమణ,పల్లెకోన ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు,వైసీపీ నాయకుడు డి. నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఎగువ పల్నాడు పారిశ్రామికాభివృద్ధే ధ్యేయం..!

**రూ. 4 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..!**





**దుర్గి: జూన్ 21 (పెన్ పవర్ న్యూస్)**

వెనకబడిన ఎగువ పల్నాడైన మాచర్ల నియోజకవర్గంలో పారిశ్రామికాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని మాచర్ల రూరల్ మండలం, రాయవరం సివారులోని ఏపీఐఐసీ (ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పోరేషన్) వారి ఎంఎస్ఎంఈ పార్క్ నందు దాదాపు రూ. 4 కోట్ల నిధులతో మౌళిక వసతుల నిర్మాణాలకు ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఐఐసీ పార్క్ నందు అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పారిశ్రామిక పార్క్ నందు ఫేజ్ -1 కింద ప్రస్తుతానికి దాదాపు రూ. 7 కోట్లతో పనులు నిర్వహించాల్సిన ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా పెద్దఎత్తున ప్రోత్సహిస్తోందని వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్నీరంగాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు యోగ దోహదపడుతుంది

**పెన్ పవర్ చల్లపల్లి జూన్ 21**

ఆరోగ్య సంరక్షణకు యోగ దోహదపడుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. అవనిగడ్డలోని విక్కుర్తి శ్రీనివాస్ కార్యాలయంలో శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగ మాస్టర్ బొప్పన హరి కిరణ్ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత యోగాసనాలు వేయించారు. పలువురు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొని, యోగాసానాలు వేశారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, యోగ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకునే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించే యోగ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనడం పట్ల విక్కుర్తి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తన దైనందిన జీవితంలో కొద్దిసేపు యోగాకు సమయాన్ని కేటాయించాలన్నారు. ప్రతిరోజు యోగ చేయడం వలన ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారన్నారు. యోగ ప్రాముఖ్యతను తెలిపేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని శ్రీనివాస్ కొనియాడారు.



## మానసిక ఒత్తిడిని జయించే ఆయుధం యోగా..!

**అనుసరిద్దాం.. ఆచరిద్దాం..! - ఎమ్మెల్యే జూలకంటి**





**మాచర్ల జూన్ 21 (పెన్ పవర్)**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో శనివారం యోగా సమ్మేళనం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా యోగా గురువులు సూచనలు అనుసరిస్తూ.., అందరితో కలిసి పలు ఆసనాలతో యోగా చేశారు. అనంతరం కార్యక్రమానికి ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సనాతన హైదవ సాంప్రదాయంలో యోగా ఒక భాగమని.., ప్రతిఒక్కరూ దైనందిన జీవితాన్ని యోగాతో ప్రారంభించాలని ఆయన సూచించారు. ఒత్తిడిని తగ్గించి.., మానసిక శక్తిని పెంచేందుకు యోగా పరమ ఔషదమని వివరించారు. భారత గడ్డపై జనించిన యోగాను మన పూర్వీకులు విశ్వానికి పరిచయం చేస్తే.., దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచమంతటా ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. తెలుగు జాతి గర్వించేలా దాదాపు 5 లక్షల మందితో ప్రపంచ రికార్డులను తిరగరాస్తూ విశాఖ కేంద్రంగా నిర్వహించిన యోగాంధ్ర ఫెస్టివల్ గిన్నిస్ రికార్డు సొంతం చేసుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.

**మంత్రి లోకేష్ తోనే యోగాంధ్రకు పునాదులు..!**

విద్యార్థి దశ నుంచే పిల్లలకు యోగాను భాగం చేస్తే.. ఆరోగ్యం..ఆనందం అందరీ సొంతమని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. యోగాంధ్ర..,ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా ఏపీ విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు వారంలో రెండు రోజులు యోగాపై శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలా విద్యార్థులకు శిక్షణ ఇస్తే..,వారందరూ వారి కుటుంబంతో పాటు, చుట్టుపక్కల పెద్దలకు శిక్షణ ఇస్తారని.. అలా జరిగితే ఆరోగ్యంధ్ర కల సాకారమవుతోందని వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం పాల్గొన్న యోగా గురువులను, పాఠశాల యాజమాన్యాలను, అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, తహశీల్దార్ కిరణ్, మున్సిపల్ చైర్మన్ షేక్.మదార్ సాహెబ్, పట్టణ ప్రజలు, వివిధ పాఠశాల విద్యార్థులు, పుర ప్రముఖులు, వాకర్స్ అసోషియేషన్ సభ్యులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆధ్వర్యంలో యోగ ర్యాలీ




**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 21:**

ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భట్టిప్రోలు మండలంలోని గ్రామా లలో యోగా కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేర ప్రతి ప్రాంతంలో యోగా కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగా యన్నారు.యోగా చేయటం వల్ల ఆరోగ్యాలు బాగుంటాయని ప్రతి ఒక్కరు యోగా పట్ల ఆసక్తులు కావాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి తన్నీరు లీలా అరుణ ఫణికుమార్,ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, పలువురు వీఆర్వోలు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిపూర్ణ మనిషికి నిలువెత్తురూపం తులసి రామచంద్ర ప్రభు..

**జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి..**



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 21**

విలువలతో కూడిన జీవన విధానాన్ని అనుసరిస్తూ కష్టపడి ఒక్కో మెట్టు ఎక్కుతూ అత్యున్నత శిఖరాలు అధిరోహించటమే కాకుండా తన స్వశక్తితో సంపాదించిన కొట్లాది రూపాయలను లక్షలాదిమంది మంది పేద విద్యార్థులకు దానం చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త , సంఘ సేవకులు తులసి రామచంద్ర ప్రభు పరిపూర్ణ మనిషికి నిలువెత్తు రూపంగా నిలిచారని గుంటూరు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం అరండాల్ పేటలోని యోగి భవన్ లో ఘనంగా జరిగిన తులసి రామచంద్ర ప్రభు జన్మదిన వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు రామచంద్ర ప్రభుని దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివిన ప్రభుకి చదువు ఎంత విలువైనదో తెలుసని అందుకే పేద విద్యార్థులను అయన కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. తన సంపాదనలో అధిక భాగం సమాజ శ్రేయస్సుకే కేటాయించే ప్రభులాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. ప్రభు చేస్తున్న నిస్వార్ధ సేవల స్ఫూర్తితో ఎంతోమంది దాతలు ఆయనతో చేతులు కలిపి సమాజహితంలో భాగస్వామ్యులు అవుతుండటం ఎంతో ముదావాహం అన్నారు. ఆపదలో ఉన్నవారు సాయం అడగక పోయినా కష్టం తెలుసుకొని ఆదుకునే ప్రభులాంటి వ్యక్తులకు భగవంతుని ఆశీస్సులు ఎప్పుడూ నిండుగా ఉండాలని ఆళ్ళ హరి అభిలాషించారు. కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య, నందూరి స్వామి, స్టూడియో బాలాజీ , దళ వాయి సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఐలా శ్రీను, కట్ట శ్రీనివాస్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను విజయవంతం చేయండి - డా.. సాంబేలు శాంతిబాయి



**మాచర్ల జూన్ 21 (పెన్ పవర్)**

వరల్డ్ వెల్ బీయింగ్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి భారత దేశ అభివృద్ధికి ఒక ఆటంకంగా ఉన్న నిరుద్యోగితను కొంతైనా తగ్గించాలనే మంచి ఉద్దేశంతో సోమవారం ఉదయం 9 గంటలకు ఎస్. కే. బి .ఆర్. కాలేజ్ నందు ప్రారంభించబడే మెగా జాబ్ మేళకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గా, అక్కి రెడ్డి ని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి ఆహ్వానించారు. ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి గారు యువతను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందు ఉంటారని వారి ఆదర్శంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. వివిధ ప్రతిష్టాత్మమైన 15 కంపెనీల ద్వారా 1000 కి పైగా ఉద్యోగాల భర్తీ జరగనుంది. టెన్త్, ఇంటర్, డిగ్రీ ,బీటెక్, ఫార్మసీ, పీజీ ఇలా వివిధ విద్యార్హతలు కలిగిన ప్రతి ఒక్కరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. 23 వ తారీకు సోమవారం ఉదయం 9:00 కల్లా అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ లు రెజ్యూమ్ తో రావాలని ఆమె తెలియజేశారు. యువత లో స్ఫూర్తి నింపే విధంగా జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య గారి మనవలు నరసింహారావు , దేశం గర్వించేదగ్గ గొప్ప కవి గుర్రం జాషువా గారి మనవరాలు రేవతి, 300 సార్లు పైచిలుకు రక్తదానం చేసిన ప్రపంచ రికార్డు విజేత డాక్టర్ సంపత్ కుమార్, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చైర్మన్ దాస్ గొప్ప పర్యావరణవేత్త కోటి మొక్కల సృష్టికర్త పద్మశ్రీ మన జీవి రామయ్య గారి కుమారుడు కనకయ్య ఇలా ఎంతోమంది వివిధ రంగాల్లో నిష్ణాతులైన గొప్ప వ్యక్తుల ప్రసంగాల ద్వారా యువతను ప్రోత్సహించడం స్థైర్యపరచడం జరుగుతుందని నిరుద్యోగులు ఇంతటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె తెలిపారు. 9885398475 అనే నెంబర్ కి కాల్ చేసి జాబ్ మేళా కోసం నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో యువత పోరు




**పెన్ పవర్ బ్యూరో**
**బాపట్ల జూన్ 21**

బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో జూన్ 23 న పార్టీ ఆఫీస్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ మేరుగ చందన్ నాగ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలం నుండి ఎటువంటి హామీలు నెరవేర్చకుండా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఇవ్వనందున వీటిపై ఈ నెల 23వ తారీఖున నిరనస ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం 23 వ తారీఖున జరగబోయే కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా అన్ని నియోజకవర్గాల నుండి నిరుద్యోగులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, జిల్లా విభజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, జిల్లా ప్రచార అధ్యక్షులు డేవిడ్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, పాల్గొన్నారు.

# యోగా వలన కలిగే లాభాలను, ప్రయోజనాలను తెలుసుకొని దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 21**

శనివారం, 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో యోగ కార్యక్రమాన్ని 10వేల మందితో ఘనంగా నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కేర్ యోగా నాచురోపతి మెడికల్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జేత జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటింపజేసుకొని 175 దేశాలలో ఈరోజు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. నెల రోజుల నుండి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో, మండలాల్లో, ప్రతి పంచాయతీలో జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రాచీన కాలం నుండి గురువులు, మహర్షులు, ఋషులు మానవ జీవితాన్ని సాధారణంగా కాకుండా ఒక మెరుగైన జీవితం గా ఆహ్లాదకరమైన, సంతోషకరమైన, జీవితం గా ఎలా మలుచుకోవాలని ఉద్దేశంతో పరిశోధించారని అన్నారు. మనం దైనందిన జీవిత ప్రవాహంలో కొట్టుకుపోయే క్రమంలో చిన్న వయసులోనే వృద్ధులుగా తయారవుతున్నామని అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామని అన్నారు. ఎక్కువ సంవత్సరాలు జీవించినప్పటికీ అది ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, ఆనందదాయకమైన జీవితం గడపటంలేదని అన్నారు. మహర్షులు ప్రాచీన గురువులు కనిపెట్టినటువంటి ప్రకృతి రహస్యం యోగా అని అన్నారు. యోగ వలన ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. జీవన క్రమంలో వచ్చి అనారోగ్యాలు దరిచేరవన్నారు. ఇంతటి మహోత్తరమైన విషయాన్ని వారు కనుగొని మనకు తెలియజేసి పరంపరగా కొనసాగుతూ భారతీయులు జీవితంలో వెలుగొందుతున్నారని అన్నారు. యోగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితికి పరిచయం చేసి ప్రపంచానికి పరిచయం చేసిన రోజు ఈ రోజని ఆయన తెలిపారు. ఈ రోజున అంతర్జాతీయ దినోత్సవం ఆంధ్ర రాష్ట్రంలో జరుపుతున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు జాతీయ యోగా దినోత్సవంను విశాఖపట్టణంలో 5 లక్షల మందితో ఏకబిగిన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో ఎక్కుతుందన్నారు. ఈరోజు గతంలో గుజరాత్ లో ఉన్న రికార్డులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు చెరిపేస్తున్నారని, వాటిని తిరగరాస్తున్నారని అన్నారు. యోగ వలన ప్రయోజనాలు, లాభాలు అందరికీ తెలియాలన్నారు. యోగులు, మునులు, మహర్షులు అందించటువంటి విలువైన ఈ విషయాలను గ్రహించి భావి భారత తరాలు ఈ పరంపరను కొనసాగించాలని అన్నారు. వారి



జీవితాలను ఆహ్లాదం, ఆనందం గా ఉంచుకోవాలన్నారు. 2047 నాటికి భారత దేశం వికసిత్ భారత్ లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. మనకి ఆర్థిక, సంక్షేమ లక్ష్యాలు నెరవేరుతాయని అన్నారు. మనందరం సుభిక్షంగా ఉంటామని అన్నారు. మన ఆరోగ్యం అంతే నాణ్యమైన, మెరుగైన, ఆహ్లాదకరమైన, సంతోషకరమైన మంచి జీవితాన్ని అనుభవించడానికి స్వర్ణాంధ్రతో పాటు యోగాంధ్ర వైపు మనం వెళుతున్నామని తెలిపారు. ఈరోజు 3 శనివారం మన రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని ఆయన అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో సూర్యలంక బీచ్ లో జిల్లా స్థాయి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, యోగాంధ్రవలన ఆరోగ్యం, ఆనందం ప్రతి మనిషికి దక్కాలని ఆయన అన్నారు. యోగాంధ్ర ను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు ఎక్కించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. యోగాంధ్ర ద్వారా యోగాను నేర్పించడం, ప్రతిరోజు చేయించడం, యోగాను రోజు చేయటం వలన మంచి ఆరోగ్యంతో మన దైనందిన కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటామని, తెలివిగా ఆలోచిస్తామని ఆయన అన్నారు. అదే హుషారుతో భారత దేశమంతా మన పనితనం వలన భారతావని ప్రపంచ దేశాల్లో జేరి ఈరోజు 4 స్థానంలో ఉందన్నారు. రాబోవు రోజుల్లో 2047న వికసిత్ భారత్ వైపు వెళ్తున్నామని అన్నారు. అంతకంటే ముందే మొదటి లేక రెండవ స్థానంలో ఉంటాం అనే సందేహం లేదన్నారు. అందరం ఏ పని చేసినా ఇష్టపడి, క్రమశిక్షణతో, సమయానికి పూర్తిచేసే విధంగా పనిచేయాలన్నారు. యోగాను ప్రతిరోజు అలవర్చుకోవాలి, దానివల్ల ఆరోగ్యం, ఆనందమే కాకుండా కుటుంబానికి తద్వారా దేశానికి మేలు చేసే ఆలోచన ఉంటుందన్నారు. మనందరం బాగుండాలి కలిసి ఉండాలి అని అన్నారు. ఎన్నో మతాలు, కులాలు, దైవాలు,దైవత్వాలు, సాంప్రదాయాలు, సంస్కృతులు కలిసి ఉన్న భారతమాత ముద్దుబిడ్డలం అని అన్నారు. భారతదేశంలో పుట్టినందుకు మనందరం గర్వపడాలని అన్నారు. రాష్ట్రంలో మనలను మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ వారి సూచన మేరకు పనిచేస్తూ 22వ స్థానంలో ఉన్న జిల్లాను 5వ స్థానానికి తీసుకువచ్చే విధంగా కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ఒకటి లేక రెండవ స్థానాల్లో, రాష్ట్రాన్ని మొదటి స్థానంలో, బాపట్ల జిల్లాను ఒకటి లేక రెండవ స్థానంలోకి తీసుకురావడానికి మనందరి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మాట్లాడుతూ, ప్రపంచంలోని సమస్త మానవాళికి యోగా వలన మంచి జరగాలని ఆయన అన్నారు. ఈ సాంప్రదాయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకువెళ్లి ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడానికి అనుమతి సంపాదించారని, జూన్ 21న యోగా దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ యోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. యోగాను దయనందన జీవితంలో ఒక భాగం చేసుకొని సాధన చేయాలని అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారుకులైన అధికారులను, యోగా గురువులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య శాలువా మరియు మెమొంటో లతో సత్కరించారు. యోగా కార్యక్రమం అనంతరం బాపట్ల నగరవణంలో జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పట్టణంలో యోగా దినోత్సవం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలూరిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక రైతుబజార్ నందు ప్రారంభమైన ఈ కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.రైతుబజార్ వద్ద నుంచి మోర్ షాపింగ్ మాల్ వరకు యువత, పుర ప్రముఖులు, సీనియర్ సిటిజన్స్ యోగాసనాలు వేస్తూ ర్యాలీగా సాగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫాని, కమిషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు, అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగాసనాలు అనంతరం, యోగా ప్రక్రియ చేయడం వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు. ఆరోగ్యం, మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలలో యోగా పట్ల అవగాహనను పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించింది.







# యోగా ముద్రతో నిద్దుర లేచిన పల్నాడు...

## గ్రామ గ్రామాన వెల్లివిరిసిన యోగ సమ్మేళనాలు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 21**

పల్నాడు జిల్లాలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు నేతృత్వంలో పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు. ప్రజలు యోగాలో పాల్గొన్నారు. జిల్లా పల్లెలు యోగ ముద్రతో నిద్దుర లేచాయి. గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలతో కలిపి 5,000 పైచిలుకు ప్రాంతాల్లో సుమారు 5 లక్షల మంది సామూహిక యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మనం మరిచిపోయిన యోగాను తిరిగి ప్రజలకు పరిచయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం చేపట్టి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు అద్భుతాన్ని ఆవిష్కరించడంలో సఫలమైంది. నెల రోజుల పాటూ జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర యాప్ ద్వారా 10 లక్షల మంది ఔత్సాహికులను నమోదు చేసి, ఇంటింటికీ వెళ్లి యోగా అవశ్యకతను వివరించారు. స్థానిక కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్స్ నందు 10,000 మందితో యోగ సమ్మేళనం నిర్వహించి నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమానికి ముగింపు పలికారు. ఒక వైపు విశాఖపట్టణంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను ప్రత్యక్ష ప్రసారంలో వీక్షిస్తూ యోగాసనాలు వేశారు.

**యోగాపై పేటెంట్ మనదే :** యుగయుగాలుగా మన సంస్కృతిలో భాగమైన యోగాను అంతర్జాతీయ దినోత్సవం నాడు గిన్నిస్ రికార్డు నెలకొల్పే విధంగా నిర్వహించి యోగాపై పేటెంట్ మనదే అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రపంచానికి చాటి చెబుతున్నారని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ గోనుగుంట్ల వెంకటేశ్వర రావు, డీఆర్వో మురళి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల నియోజవర్గ రాజకీయ పార్టీలతో మాస్టర్ ట్రైనర్స్ సమావేశం




**మాచర్ల, పెన్ పవర్, జూన్ 22**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, వారి ఆదేశాల మేరకు శ్రీయు తాసిల్దార్ వారి కార్యాలయం మాచర్ల నందు శనివారం మధ్యాహ్నం 12.30 నిమిషములకు శ్రీయుత ఎలక్ట్రికల్ రోల్ రిజిస్ట్రేషన్ అధికారి వారి అధ్యక్షతన 101- మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం నందు ఏ.ఈ.ర్.ఓ మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల తో అలాగే మాస్టర్ ట్రైనర్స్ తోటి సమావేశం నిర్వహించడం జరుగినది ఈ సమావేశం నందు అనేక అంశాల పట్ల చర్చించడం జరిగినది. ముఖ్యముగా పోలింగ్ బూతులకు సంబదించి వాటి కున్న సదుపాయాలు, అలాగే 1200 ఓట్లు మించిన పోలింగ్ బూతులను పరిశీలించడం, అలాగే ఎక్కడైతే వేరే ప్రదేశము లో ఉంటూ పోలింగ్ బూతునకు దూరముగా ఓటర్స్ ఎవరైనా ఉన్నారా అనే విషయములపైన ఈ సమావేశం నందు చర్చించడం అలాగే రానున్న రోజులలో మాస్టారు ట్రైనర్స్ చేత బీ ల్ ఓ లకు ట్రైనింగ్ ఇవ్వడం గురించి,చర్చించడం జరిగినది, అలాగే ఈ సమావేశం అనంతరం మాచర్ల అర్బన్ కు సంబందించిన పలు పోలింగ్ బూతులను శ్రీయుత ఎలక్ట్రికల్ రోల్ రిజిస్ట్రేషన్ అధికారి తో పాటు శ్రీయుత మాచర్ల తహసీల్దార్ వారు, అలాగే శ్రీయుత మాచర్ల కమీషనర్ గారు పరిశీలించడం జరిగినది.

## ఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21:**

అంతర్జాతీయ యోగ దినోత్సవంసందర్భంగా స్థానికఆర్.వి.యస్.సి.వి.యస్. ఇంగ్లీషు మీడియం హై స్కూల్ ప్రాగణంలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట విద్యాసంఘం ప్రెసిడెంట్ తేళ్ళ సుబ్బారావు యోగ దినోత్సవం ప్రాముఖ్యతను మరియు యోగ ఆసనాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులందరికీ చాలా చక్కగా వర్ణించారు. అలాగే సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ మైలవరపు శివానంద కుమార్ యోగ మన భారతీయ సంస్కృతిలో ఒక భాగం అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో ఈ యోగ దినోత్సవాన్ని ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరి అదృష్టం అని, యోగ రోజు మన దిన చర్యలో భాగం కావలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధిని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ షేక్ గౌషల్ ఆజామ్ పాల్గొని యోగ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిలకలూరిపేటలోని అసిస్ట్ సంస్థ ప్రధాన కార్యాలయంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ జాష్టి రంగారావు యోగా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన యోగా ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవర్చుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో యోగా పట్ల అవగాహనను, ఆసక్తిని పెంపొందించింది.

## జాండ్రపేటలో ఘనంగా 'యోగాంధ్ర' కార్యక్రమం





**చీరాల, పెన్ పవర్, జూన్ 22**

చీరాల మండలం జాండ్రపేటలోని బీవీ -బీఎన్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్లో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో దేవాంగపురి పంచాయతీ సెక్రెటరీ మందలపు శ్రీనివాసరావు, చీరాల మండల విద్యాధికారి పాలేపు సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## శభాష్.. షలీమా

### జిల్లా కలెక్టర్ మురళి అభినందించారు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 21:**

మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలను అనేకచోట్ల ఏర్పాటు చేసి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నందుకు బాపట్ల మండల తాసిల్దార్ షేక్. సలీమా ను అభినందించి సత్కరిస్తున్న బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య.



## పర్యాటక ప్రాంతంలో యోగాంధ్ర విజయవంతం







**విజయపురిసౌత్ : జూన్ 21 శనివారం (పెన్ పవర్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు విజయపురిసౌత్ లో శనివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. స్థానిక లాంచీ స్టేషన్,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్థానిక లాంచీ స్టేషన్ లో విద్యార్థులతో కలిసి పర్యాటక శాఖ ఉద్యోగులు యోగాసనాలు చేశారు. అనంతరం లాంచీ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఉద్యోగులు వినయతుల్లా, రామారావు, రాజేష్, శ్రీను, రమణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో యోగా దినోత్సవం







**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 22**


జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నాడు వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ లో పిల్లల చేత ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని ఆధ్వర్యంలో టీచర్స్, సచివాలయ సిబ్బంది యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శరీరాన్ని, మనసును ఏకం చేసి, శ్వాసపై ధ్యాస పెట్టి, విద్యార్థులు పాఠశాల దశ నుండే యోగా అభ్యసించి, ప్రతిరోజు పాఠశాలలోనూ, ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసినట్లయితే మంచి ఆరోగ్యాన్ని పొంది, చదువుపై ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, పరీక్షలు అంటే భయం పోవడం, ఒత్తిడిని అధిగమించడం జరుగుతుందని తెలియ చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సూర్య నమస్కారాలు, వివిధ రకాల యోగాసనాలు ప్రదర్శించడం జరిగింది.

## వేద పాఠశాల రజతోత్సవ వేడుకలు మరియు

# అంతర్జాతీయ యోగా దినోత్సవం







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 21:**

చిలకలూరిపేట : స్థానిక వేద పాఠశాలలో జూన్ 21 శనివారము అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద ఎన్ సిసి క్యాడెక్స్ యోగాసనాలతో ప్రత్యేకమైన విన్యాసాలతో విద్యార్థినే విద్యార్థులను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ గిరి పెర్సీస్వరూప విద్యార్థుల ఉద్దేశించి యోగాభ్యాసన ద్వారా రోగాలను దూరం చేయవచ్చునని క్రమం తప్పకుండా యోగాసనాలు చేస్తే మనిషి శారీరకంగా మానసికంగా ఆరోగ్యవంతల అవతారన్నారు. అలాగే ఈరోజు మన పాఠశాల ప్రారంభించి 25 సంవత్సరములు అయినది ఈ శుభ తరుణంలో పాఠశాల రజోత్సవాలను జరుపుకుంటున్నాం , 25 సంవత్సరాల నుండి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్యదీప్తి యోగాభ్యాసన చేయుట వలన ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది .అంతేకాదు యోగము అనేటువంటిది పతంజలి మహర్షి 500 సంవత్సరాలకు పూర్వమే ప్రపంచానికి అందించారు. అష్టాంగ యోగము అనేటువంటివి ముఖ్యమైనటువంటివి అవి ఆసన ప్రాణాయామ, యమ, నియమ, ప్రత్య హార, ప్రత్యాహార, ధారణ ధ్యాస, సమాధి అనేవి ముఖ్యమైన రకాలు. యోగ అంటే కలయిక అని అర్థం కూడా ఉన్నది యోగ వ్యక్తి కుటుంబాన్ని సమాజము ,దేశము మధ్య సమన్వయానికి ఉద్దేశించినది ఉంటుంది అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల రజితోత్సవాలు జరుపుకోవడం ఆనందదాయకం. పాఠశాల ప్రారంభించిన మొదలు దానిని తన ఇష్టమైన సంస్థగా భావించిన డేవిడ్ అయ్యయొక్క అమృతమైన హస్తాలతో నెలకొల్పబడి, ఆయన ఆశయాల కనుగుణంగా నడపబడుతూ అనేకమంది పేద విద్యార్థులకు ఆపన్న హస్త మైనది. డాక్టర్లుగా టీచర్లుగా ,అలాగే వ్యాపారవేత్తలుగా రాజకీయ నాయకులగా, కలెక్టర్లుగా కూడా తీర్చి తీర్చబడ్డారు. అలాగే మన పాఠశాల ప్రిన్సిపాల్ డానియల్ పాఠశాల ఉద్దేశించి ఇటువంటి మంచి పాఠశాల అరుదైన పాఠశాలగా మనం చెప్పవచ్చు ఎందుకంటే లాభాపేక్ష లేకుండా మధ్యతరగతి కుటుంబాలకు విద్య నందిస్తూ సామాజిక సేవ పరమావధిగా భావిస్తూ విద్యార్థులు భావి భారత జీవితాలకు పునాదిని వేస్తున్న ఉన్నతమైన పాఠశాల మన వేద అనడంలో ఎటువంటి సందేహము లేదు. అలాగే ఈరోజు మనం యోగా దినోత్సవం కూడా జరుపుకుంటున్నాం . విద్యార్థిని విద్యార్థులకు మరొకసారి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలాగే పిరమిడ్ లు ఉపన్యాసములు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్ మరియు ప్రిన్సిపాల్ డానియల్ ,శ్రీలక్ష్మి అలాగే యోగ ఉపాధ్యాయులు వేదాంతం పార్థసారథి ,వ్యాయామ ఉపాధ్యాయులు మనోహర్ ఎన్సిసి ఏఎన్ఓ, ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జాబ్ మేళా



















**చీరాల, పెన్ పవర్, జూన్ 22**

చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య యువ నాయకులు గౌరీ అమర్నాథ్ జన్మదినం పురస్కరించుకొని చీరాల పట్టణం ఎన్ ఆర్ పి ఎం హైస్కూల్ నందు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశారు. వేలాదిగా యువత జాబ్ మేళాలో పాల్గొన్నారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ మరియు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ యువతకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెడికల్ క్యాంప్ వాటర్ మజ్జిగ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. జాబ్ మేళాలో పాల్గొని జాబ్ సాధించి యువత తమ కలలను అధిరోహించాలని కోరుకున్నారు. అనంతరం అన్నా క్యాంటీన్ ను సందర్శించి స్వయంగా అన్నం వడ్డించి క్వాలిటీ ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జాబ్ మేళా ఆర్గనైజింగ్ కమిటీని అభినందించారు. అలాగే చీరాలలో మొట్టమొదటిసారిగా ఆల్ ఇండియా సైకిల్ కాంపిటీషన్ ని 22-06-2025 మార్నింగ్ వాడరేవు నుండి ప్రారంభిస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం






**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 21:**

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ యోగా యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ప్రత్యేకించి ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని “యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్” అనే థీమ్ తో జరుపుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై ఫణీంద్ర కుమార్ విద్యార్థిని విద్యార్థులచే సూర్య నమస్కారాలు, కూర్చుని, నిలబడి, బోర్లా మరియు వెల్లికిలా పడుకుని చేసే ఆసనాలను ఆచరించడం జరిగింది. డాక్టర్ ఎన్. వినోద అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీచింగ్ అసోసియేట్ జి నూకరత్నం, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.